తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాదాద్రి భువనగిరి
ఆదివారం
17 ఆగష్టు 2025
పేజీలు : 8



# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**అర్హులందరికీ రేషన్ కార్డు అందజేస్తాం**

**పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవం**

**రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో**

**శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**





**గుండాల/ఆళ్లపల్లి ,ఆగస్ట్16 (జనంసాక్షి)** శనివారం మండల కేంద్రంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించి రాయపాడు అనంతోగు ఆళ్లపల్లి పంచాయతీలో పలు సీసీ రోడ్లను ప్రారంభించారు అనంతరం, మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు సుమారు 549 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు అలాగే 19మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసారు అనంతరం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఎంచుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ మన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఆకలితో ఉండకూడదనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని,అందులో భాగంగానే మండల వ్యాప్తంగా 549 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్డుల ద్వారా మండల వ్యాప్తంగా 4164 రేషన్ లబ్ధి పొందనున్నారని ఇందిరమ్మ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పథక రచనలు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులు పూర్తి చేసుకోవాలని నాలుగు విడతలుగా అకౌంట్లో డబ్బు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి గొప్ప సాహసోపేత నిర్ణయం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం పథకం అమోఘమైనదని ఈ సందర్భంగా కొనియాడారు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ( రైతు కూలీలకు) మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్ళడం కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ , ఎంపీడీవో శ్రీనివాస్ , పి ఆర్ డి ఓ రామనాథం , పి ఆర్ ఏ ఈ వినీత్ , ఎం ఈ ఓ శాంతారావు వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య , కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం, శ్రీకాంత్ సీనియర్ నాయకులు పెండకట్ల పాపారావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనాథ్ మండల నాయకులు మహమ్మద్ అతహార్ పడిగ సమ్మయ్య నులకతాటి శ్రీను శేఖర్ భరత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## అబార్షన్ ఆపరేషన్ వికటించి మహిళ మృతి..

**మృతదేహంతో ప్రైవేట్ హాస్పిటల్ ముందు ధర్నా..**



**తుంగతుర్తి ఆగస్టు 16 (జనంసాక్షి)** అబార్షన్ ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సంగెం గ్రామానికి చెందిన బయ్యగళ్ల విజిత (26) గోరంట్ల గ్రామానికి చెందిన బయ్యగల్ల శ్రీనుతో గతంలో వివాహం జరిగింది. కాగా వీరికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. కాగా ఇటీవల విజిత మూడవసారి గర్భం దాల్చింది ఈనెల 15న సాయంత్రం కడుపునొప్పి రాగా మండల కేంద్రంలోని ప్రవేట్ హాస్పిటల్ ను సంప్రదించారు స్కానింగ్ చేయాలని చెప్పడంతో డాక్టరు స్కానింగ్ చేయగా బిడ్డ అడ్డంగా ఉందని అబార్షన్ చేయాలనిచెప్పాడు 25 వేల రూపాయలు చెల్లిస్తే అబార్షన్ చేస్తానని చెప్పడంతో అట్టి డబ్బులు చెల్లించాడు **మిగతా 2లో**



## సీఎంఆర్ఎఫ్ చెక్ లలో అక్రమాలకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్

**రూ.9.30 లక్షల నగదు, 5 సెల్ ఫోన్ల స్వాధీనం**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

2

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**బూర్గంపహాడ్ ఆగష్టు 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ప్రభుత్వ ఆసుపత్రి 108 అంబులెన్స్ వాహనంలో మహిళ ప్రసవించింది. స్థానిక మండలం రాంపురం కెసిఆర్ కాలనీ చెందిన గర్భిణీ సిహెచ్ స్వప్న పురిటి నొప్పులు అధికంగా రావటంతో మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షించి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించిన తరుణంలో నొప్పులు అధికం కావడంతో 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన్ అంబులెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి తీసుకెళ్తున్న క్రమంలో నొప్పులు అధికం కావడంతో పైలట్ విజయ్ భాస్కర్ వాహనాన్ని మార్గం మధ్యలో నిలిపి ఇఎంటీ సుభద్ర చాకచక్యంగా వ్యవహరించి మూడో కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వెంటన్టే అంబులెన్స్ సిబ్బంది శిశువుకు పొడి, వెచ్చని, చూషణ సంరక్షణ అందించారు. వెను వెంటనే తల్లి బిడ్డలను క్షేమంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిని వైద్యులు పరీక్షించి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన పైలెట్ విజయ్ భాస్కర్, ఈఎంటి సుభద్రను వైద్యులు అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లలో ఉత్సాహంగా జిల్లా యంత్రాంగం

**ఎమ్మెల్యే జారే తో పాటు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ లు హాజరు**

**సుమారు 50 వేల మందితో సభ ఏర్పాటు : ఎమ్మెల్యే జారే**



**చంద్రుగొండ, ఆగస్టు 16 (జనంసాక్షి):** ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను సమీక్షించేందుకు చంద్రుగొండకు చేరుకుంది. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆహ్వానంతో సీఎం పర్యటన జరగనుండగా, రాష్ట్రంలో వేగంగా ఇందిరమ్మ ఇళు నిర్మితమైన నియోజకవర్గంగా అశ్వరావుపేట నిలిచింది. ఇందులో చంద్రుగొండ మండలం తొలి స్థానంలో ఉంది.పర్యటనకు సంబంధించి హెలిపాడ్, సభావేదిక, పూర్తయిన ఇళ్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలిసి పరిశీలించారు.బెండలపాడు గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సభకు దాదాపు 50 వేల మంది హాజరు కానున్నారు.దామరచర్లలో సభావేదిక, చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయం సమీపంలో హెలిపాడ్ ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, ఫజల్ భక్ష్, బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, చిట్టెంశెట్టి మహేష్, బోయిన భోగి కోటేశ్వరరావు, కాశీ విశ్వనాథ్, విజయ్ సంక, శంకర్, వసీం పాషా, సయ్యద్ అన్వర్, పుల్లయ్య, ఆలకుంట రామదాస్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన తహసిల్దార్ మణిధర్



**మణుగూరు, ఆగస్టు 16 (జనంసాక్షి):** గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వపురం తహసిల్దార్ మణిధర్ పేర్కొన్నారు. శనివారం అశ్వాపురం మండలంలోని గొందిగూడెం కొత్తూరు ఎలుకలగూడెం వేములూరు మనుబోతుల గూడెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా గొందుగూడెం కొత్తూరు ఎలకలగూడెం గ్రామాల మధ్యలో తుఫాన్ ప్రభావం మూలంగా పొంగి ప్రవహిస్తున్న ఇసుక వాగును వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం మూలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొంగి ప్రవహించే వాగులను దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం శనివారం రాత్రి వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో ఇసుక వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం తుఫాన్ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల ప్రజలు ఏవైనా అత్యవసర సేవలు అవసరం ఉంటే ముందుగా రెవిన్యూ పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

# అబార్షన్ ఆపరేషన్ వికటించి మహిళ మృతి

## మృతదేహంతో ప్రైవేట్ హాస్పిటల్ ముందు ధర్నా..

దీంతో ఆమెకు అబార్షన్ చేశాడు ఏమైందో ఏమో గాని మహిళ తీవ్ర రక్తస్రావం కాగా ఆమెను వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించాలని చెప్పడంతో ఖమ్మం తరలించారు అక్కడ కూడా వారు పరిస్థితి విషమంగా ఉండడంతో చేర్చుకోలేమని చేతులెత్తేశారు చివరికి మమత ఆసుపత్రిలో చేర్పించారు అక్కడ డాక్టర్లు పరిశీలించి గర్భసంచి పగిలిందని చెప్పారు దీంతో ఆమె చికిత్స పొందుతుండగా తీవ్ర రక్తస్రావమై శనివారం మరణించింది. దీంతో మృతురాలి బంధువులు మండల కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ చేసిన అబార్షన్ ఆపరేషన్ వల్లనే మరణించిందని తమకు న్యాయం జరగాలని కోరుతూ మృతురాలి శవాన్ని హాస్పిటల్ ముందు ఉంచి ధర్నా చేస్తున్నారు ఇందుకు బాధ్యులైన ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకుని. న్యాయం జరిగేంత వరకు తాము ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు దీంతో పోలీసులు





సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం



**చందంపేట ఆగష్టు 16(జనంసాక్షి):** చందంపేట మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు జాలే నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు చిత్రి యాల సహకార బ్యాంక్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ 25 వేలు విరాళం గ్రామస్తులకు అందించారు. అడగగా వెంటనే మంచి మనసుతో స్పందించిన నరసింహారెడ్డి గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. గతంలో మా గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయానికి హైమాస్ లైట్లు ఏర్పాటు చేసి నేడు ఆలయ అభివృద్ధి కొరకు ఇరవై ఐదు వేల రూపాయలు విరాళం అందించిన నరసింహారెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు వారిపై వారి కుటుంబ సభ్యులపైనా ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు లక్ పతి నాయక్, గోప్య నాయక్, తులసీరాం నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్పాత్ లను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

## ఈవో కంది మహేష్



**బూర్గంపహాడ్ ఆగష్టు 15 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ పంచాయతీలో సారపాక సెంటర్లో రోడ్డుకు ఇరువైపులా, తాళ్లగొమ్మూరు, కోయగూడెం వరకు ఉన్న దుకాణ సముదాయాలు ఫుట్పాత్ ల పైకి తీసుకువచ్చి వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని పంచాయతీ ఈవో కంది మహేష్ హెచ్చరించారు. సినిమాహాల్ సెంటర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఫుట్పాత్లను ఆక్రమించడంతో వచ్చి పోయే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు చేస్తే వారికి నోటీసులు జారీ చేసి పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఫుట్పాత్, డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈవో ను కోరడంతో ఈ మేరకు ఆయన చర్యలు చేపట్టారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ లలో అక్రమాలకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్

## రూ.9.30 లక్షల నగదు, 5 సెల్ ఫోన్ ల స్వాధీనం

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

కోదాడలో సీఎంఆర్ఎఫ్ చెక్ లు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.ఈ కేసులో చెడపంగు నరేష్, మర్ల వీరబాబు,ఉప్పుల మధు, సురగాని రాంబాబు,గుంటుక సందీప్,రంగిశెట్టి వెంకటరావు నిందితులని తెలిపారు.కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసులో సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్, ప్రైవేట్ పీఏలుగా పని చేసిన మర్ల వీరబాబు, ఉప్పల మధు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పర్యవేక్షించేవారని తెలిపారు.2023 నవంబర్ నెలలో జనరల్ ఎలక్షన్ కోడ్ వస్తుందని చూసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేశ్, వీరబాబు, మధు, వారి వెంట తిరిగే సూరగాని రాంబాబు వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ఎఫ్ చెక్ లను పక్కన పెట్టి అట్టి చెక్ లను వారు రీవాలిడేషన్ చేయించుకొని, అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లలో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం వేశారని తెలిపారు.ఈ పథకంలో భాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి, అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అకౌంట్లలో చెక్కులు జమ చేయించినట్లు తెలిపారు.ఈ డబ్బులను లబ్దిదారులకు చెందకుండా నకిలీ అకౌంట్ల ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులను అందరు కలిసి పంచుకున్నారని అన్నారు.చెడపంగు నరేష్ తన స్నేహితుడైన రంగిశెట్టి వెంకటరావు అకౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడని అన్నారు.గుంటుక సందీప్ నుండి డ్రా చేయని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన 5 సెల్ ఫోన్లు, నకిలీ అకౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన రూ.9.30 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు 13 లక్షల 63 వేల రూపాయలని తెలిపారు.అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు చెప్పారు.కోదాడ మాజీ



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పని చేసిన ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి ఆయనకు తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల కేసును త్వరితగతిన ఛేదించడంలో పర్యవేక్షణ చేసిన కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించిన కోదాడ టౌన్ సీఐ శివ శంకర్, ఎస్ఐ హనుమ నాయక్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, , శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యల్లా రెడ్డి, సతీశ్ నాయుడు, రాంబాబును అభినందించారు.ఈ కేసును ఛేదించిన సిబ్బందికి రివార్డ్స్ అందించారు.



# యువతకు టీషర్టులు.. విద్యార్థులకు పెన్నులు అందజేత..

**బూర్గంపహాడ్ ఆగష్టు 15 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు పాఠశాల విద్యార్థులకు పెన్నులు, క్రీడకు సంబంధించి గ్రామంలో యువత లెవన్ గ్రూప్ కు టీషర్టులు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన నీరుడు ప్రభాకర రావు మంజుల దంపతుల కుమార్తె నీరుడు ప్రజ్వల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ తొలి ప్రయత్నంలో నవోదయ సీటు సాధించినందుకు ఆ విద్యార్థిని శాలువాతో సత్కరించి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, గ్రామవార్డు సభ్యులు నాగరాజు, బీసీ సంఘం ఉపాధ్యక్షులు మెండె చంద్రశేఖర్, ఆకుల రఘు, ఆకుల వెంకటకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పల్లె జంగారెడ్డి ఆశయ సాధనకు పునరంకి తమవుదాం

## ○ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం. ఆగష్టు 16. ( జనంసాక్షి):**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ పల్లె జంగారెడ్డి గారి ఆశయ సాధనకు పునరంకిత మౌదామని ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు శనివారం లింగ వారి గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు అమరజీవి పల్లె జంగారెడ్డి గారి ఐదవ వర్ధంతి సందర్భంగా లింగ వారి గూడెం లోని స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు అమరవీరుల కుటుంబాలు కురిమిద్ద లింగయ్య, మరియు ఎల్లంకి శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరమార్శించి కమ్యూనిస్టు పార్టీ మరియు నేను వ్యక్తిగతంగా ఎప్పుడు ఆపద వచ్చిన మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ జంగారెడ్డి గారు మారుమూల గ్రామంలో జన్మించి నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కమ్యూనిస్టు నాయకులకు వాలంటరీగా పనిచేసి కమ్యూనిస్టు పార్టీ భావాలకు ఆకర్షితులై సిపిఐ లో చేరి భూస్వాముల పెత్తందారు లకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల కొరకు భూమి కావాలని ఇండ్లు ఇళ్ల స్థలాలు కావాలని చాలా ఎన్నో ఉద్యమాలు నిర్వ హించారు. సిపిఐ మండల కార్యదర్శిగా సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ గా ఇన్చార్జి సర్పంచ్ గా పనిచేసి అందరి మన్ననలు పొందారు అని ఆయన అన్నారు అదేవిధంగా ధర్మ బిక్షం ఉజ్జిని నారాయణరావు గారితో కలిసి రాచకొండ ప్రాంతంలో భూమిలేని పేదలందరికీ భూములు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారు అదేవిధంగా ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం మరియు బస్సు ను ఏర్పాటు చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు జంగారెడ్డి గారు మన మధ్యన లేకపోయినా ఆయన కలలు కన్న సమాజం కొరకు ఈ ప్రాంతానికి సాగునీరు వచ్చేవరకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు జంగారెడ్డి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, కే శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మంచాల సైదులు, మంచాల జంగయ్య, పొట్ట శంకరయ్య, పందుల యాదగిరి, మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ, పల్లె గోపాల్ రెడ్డి, భీమనపల్లి గాలయ్య, బొమ్మ కంటి మహేష్, బద్దుల పెంటయ్య, బద్దుల సుధాకర్, పల్లె సత్తిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, జంగారెడ్డి కుటుంబ సభ్యులు, దయాకర్ రెడ్డి వారి సతీమణి అరె, కూతుర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్ పై వరి నాటు - నిరసన తెలిపిన సిపిఎం పార్టీ



**బూర్గంపహాడ్ ఆగష్టు 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక నుండి ఇరవెండి వెళ్లే రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారిశ్రామిక వాడగా పేరొందిన సారపాకకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో రోడ్లు పై గుంతలపడి అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. గుంతల మయమైన రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలలో పడి గాయాల పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అందుకు నిరసనగా శనివారం వరి నాటు వేసి నిరసన తెలియజేస్తునట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, ప్రజల ప్రాణాల్ని కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి ఆ రోడ్డు పూర్తిగా దెబ్బతిని పోయిందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఆందోళనలు, నిరసనలు తెలియజేయడం వల్ల అధికారులు భద్రాచలం నుండి మట్టి తీసుకొచ్చి ఆ గోతులలో పోయటం వల్ల బురద మయమైయిందని, ఆ బురదలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేయాలని అధికారులకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, SKఅబిదా, కౌవులూరి నాగమణి, సరూప, ఐశ్వర్య, బోళ్ళ ధర్మ, నరసింహారావు, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయక గురుకులానికి విద్యుత్తు పునరుద్ధరణ

## సహకరించిన కాంట్రాక్టర్ సతీష్, కేదారేశ్వర రెడ్డి



**బూర్గంపహాడ్ ఆగష్టు 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం గురుకుల పాఠశాలలో శుక్రవారం రాత్రి 63 కెవి ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్ అవ్వడంతో వెంటనే రాత్రి సమయంలో ట్రాన్స్ఫార్మర్ లేకపోయినా వేరే 25 కెవి ట్రాన్స్ఫార్మర్ తో మరమ్మతులు చేపట్టారు. అర్ధరాత్రి సమయంలో వెంటనే స్పందించిన కాంట్రాక్టర్ సతీష్, కేదారేశ్వర రెడ్డి వారి ట్రాక్టర్లు పంపించి రెడ్డి దగ్గర 25 కేవీ తీసుకువచ్చి పని ప్రారంభించిన క్రమంలో సతీష్ ట్రాక్టర్ బురదలో దిగబడిన కారణంగా రెడ్డి ట్రాక్టర్ తో ఆ ట్రాక్టర్ ని బయటికి తీసి సుమారు రాత్రి 3 గంటల సమయానికి 25 కెవి ట్రాన్స్ఫార్మర్ తో గురుకుల పాఠశాలకు, హాస్టల్ కు కరెంటు విద్యుత్తు వెలుగులను అందించారు. ఈ టీంలో ముఖ్యంగా స్థానిక లైన్మెన్ జిలాని, లైన్ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, రామకృష్ణ, భాస్కర్, లైన్మెన్ ప్రదీప్, అసిస్టెంట్ లైన్మెన్ ఆర్టిజన్ వెంకన్న, ప్రసాద్ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఈ విద్యుత్తు పునరుద్ధరణను పూర్తి చేసి హాస్టల్ విద్యార్థులకు విద్యుత్తు వెలుగులను అందించారు.

# రోడ్లపై గుంతలు వెంటనే పూడ్చండి

## ○ ప్రజా సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలి ○ సిపిఎం పార్టీ ఎంబి నర్సారెడ్డి..

**బూర్గంపహాడ్ ఆగష్టు 15 (జనంసాక్షి)**




భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కమిటీ సమావేశంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పోర్చాలని, ప్రజా సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. సారపాక పార్టీ కార్యాలయంలో భయ్యా రాము అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. బూర్గంపహాడ్ ప్రాంతంలో జాతీయ రోడ్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రోడ్లు విపరీతమైన గోతులు పడి ద్విచక్ర వాహనాలు కింద పడ్డ సంఘటన లు ఉన్నాయన్నారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సార పాక, ఇరవెండి వెళ్లే రోడ్డు, మసీదు నుండి తాళ్ళగొమ్మూరు వెళ్లే రోడ్డు చాలా దారుణం గా గోతులు పడి ప్రజల్ని గ్రామపంచాయతీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు. సారపాక మెయిన్ సెంటర్ నుండి బూర్గంపహాడ్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంటలమయమైందని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా నటిస్తున్నారని, ఇప్పటికే కురుస్తున్న వర్షాలకు రోడ్లు పైన నడిచే పరిస్థితి లేదన్నారు. ఇరవెండి మణుగూరు వెళ్లే రోడ్లో గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తే భద్రాచలం నుండి కూలగొట్టిన ఇల్లు ఇటుక పొడి ఇసుక తీసుకొచ్చి గోతుల్లో పోయటం వల్ల మోటార్ సైకిల్ జారీ కింద పడ్డ సంఘటన గురువారం రాత్రి జరిగిందని, అందుకే సంబంధిత అధికారులు వెంటనే ఈ రోడ్లు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాల్ని కాపాడాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనకం వెంకటేష్, అబిదా, గుంటక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగా మాత విగ్రహ ఊరేగింపు

**కూసుమంచి' ఆగస్టు 16, ( జనంసాక్షి) :**
మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో మత్స్యకారులు నూతనంగా నిర్మించుకున్న గంగాదేవి ఆలయం నందు గంగా మాత విగ్రహాని విగ్రహాన్ని ప్రతిష్ట చేయటకు కొరకు శనివారం సాయంత్రం 6 గంటలకు పూజారులు ముహూర్తం ఖరారు చేయగా దానికి అనుగుణంగా గతంలో నిర్మించుకున్న గంగాదేవి ఆలయము నందు ఉన్న గంగా మత విగ్రహాన్ని ఆ ఆలయం నుండి ఊరేగింపుగా ఊరంతా పండగ వాతావరణం లో చిన్న, పెద్ద, తేడా లేకుండా అధిక సంఖ్యలో మహిళలలు డీజే కు అనుగుణంగా డాన్స్ చేస్తూ గంగామాత విగ్రహాన్ని ఊరేగింపు చేసి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు వివరాల్లోకి వెళితే గత 30 సంవత్సరాల క్రితం పాలేరు రిజర్వాయర్ చెంత నిర్మించిన గంగాదేవి ఆలయం ప్రతి సంవత్సరం రిజర్వాయర్ నీరు గుడి చుట్టూ చేరి మత్స్యకారులకు గుడి వద్దకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించుకుందామంటే అణువుగా లేకపోవడంతో మత్స్యకారులు గంగాదేవి నూతన ఆలయాన్ని రిజర్వాయర్ సమీపంలోనే ఎత్తైన ప్రాంతం యందు నిర్మించుకోవాలని ఆలోచన చేసి ఇదే సంవత్సరం ఏప్రిల్ నెలలో గంగామాత ఆలయ కమిటీని ఏర్పాటు చేసుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరియు మత్స్యకారుల సహకారం తో ఆనాడు ఏప్రిల్ మూడవ తేదీన గంగామాత నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి తమకు ఉన్న సంబంధాలతో మరియు మత్స్యకారుల సహకారంతో చందాల రూపంలో ఆర్థిక వనరులు సమీకరించుకొని నాలుగు నెలల లోపే గంగా మాతా ఆలయ నిర్మాణం చేసుకొని ఈరోజు వేద పండితుల సమక్షంలో గంగామాత విగ్రహానికి సకల పూజలు నిర్వహించుకుని వేద పారాయణం నడుమ గంగాదేవి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో గంగా మాత ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ సింగం



రామకృష్ణ, మరియు కమిటీ సభ్యులు సింగం వెంకటేశ్వర్లు, దేశ బోయిన నాగేశ్వరరావు, , షేక్ మల్సూర్, నిమ్మర బోయిన నాగేశ్వరరావు, నిమ్మర బోయిన శేఖర్, డోలు సంతోష్, భయ్యా శ్రీశైలం, సింగం సోమయ్య, మరియు గ్రామ పెద్దలు మారోజు భీష్మ చారి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ జహంగీర్ షరీఫ్, పిల్లి రాంబాబు, గొల్లపూడి వీరన్న, మరియు మత్స్యకారులు వారి కుటుంబాలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు - 18 నెలల్లో రూ.2.11 కోట్లు పంపిణీ

**చంద్రుగొండ, ఆగస్టు 16 (జనం సాక్షి):**
అశ్వరావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుంచి ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ నిధులుగా అర్హులైన పేదలకు సుమారు రూ.2 కోట్ల 11 లక్షలు అందజేయబడినట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



**మండలాల వారీగా చెక్కుల పంపిణీ వివరాలు:**
దమ్మపేట మండలం – రూ.13,50,500
అశ్వరావుపేట మండలం – రూ.13,70,500
ములకలపల్లి మండలం – రూ.12,50,500
అన్నపురెడ్డిపల్లి మండలం – రూ.6,04,500
చంద్రుగొండ మండలం – రూ.8,89,500
మొత్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.48,60,500 విలువైన చెక్కులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అర్హులైన పేదలకు అందజేయబడ్డాయి.

**ఎల్ ఓ సి ద్వారా ముందస్తు సాయం – వైద్య సేవల్లో అండగా ప్రభుత్వం**
హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌లో సర్జరీ నిమిత్తం చేరిన వారికి రూ.30 లక్షల వరకు ముందుగా ఎల్ఓసీ ద్వారా ప్రభుత్వం సాయం చేసింది. అలాగే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు రూ.50 లక్షల వరకు వైద్య చికిత్స నిమిత్తం అందజేయనున్నట్లు తెలిపారు

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు:**
అశ్వరావుపేట మండలం – రూ.1.20 కోట్లు
దమ్మపేట మండలం – రూ.1.02 కోట్లు
ములకలపల్లి మండలం – రూ.86 లక్షలు
అన్నపురెడ్డిపల్లి మండలం – రూ.89 లక్షలు
చంద్రుగొండ మండలం – రూ.57 లక్షలు
మంజూరు కాగా ఈ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, పాఠశాల మరమ్మతులు, తాగునీటి సమస్యల పరిష్కారం తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.

**90% సబ్సిడీతో గొర్రెలు, పందుల పంపిణీ:**
ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు పొందిన రైతులకు గొర్రెలు, మేకలు, పందుల పెంపకం కోసం 90% సబ్సిడీతో ఒక్కో యూనిట్‌కు రూ.1 లక్ష వరకు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈ నెల చివరి వరకు ఈ అవకాశాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. అర్హులైన రైతులు సంబంధిత వెటర్నరీ డాక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుఅంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, కాశీ విశ్వనాథ్, చిట్టెం శెట్టి మహేష్, భోగిన బోయిన కోటేశ్వరరావు, శంకర్, బడుగు కృష్ణవేణి, ఇమ్రాన్, ఇస్లావత్ రుక్మిణి, వసీం పాషా, ఆలకుంట రాందాస్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా

# పట్నం శీను నియామకం

**భువనగిరి, ఆగష్టు 16 (జనంసాక్షి)**



భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పట్నం శీను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. ఉపాధ్యక్షులుగా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుండెపురిలోఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**తుంగతుర్తి ఆగస్టు 16 (జనం సాక్షి)**



తిరుమలగిరి మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో శనివారం శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా జన్మాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ మేరకు . చిన్నపిల్లలు వేసిన గోపికలు కృష్ణుడు వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. సృష్టి స్థితి కారకుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా గోకుల అష్టమి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రంలో జన్మించినాడు ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గుండెపురి గ్రామంలో శ్రీకృష్ణుని వేషధారణలో పాలకుర్తి యశ్వంత్ గౌడ్, గోపికల వేషాధనలో, పాలకుర్తి రిత్విక, గౌరీ,సింధు, అందరిని అలరించారు....



## నూతన వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

### ఎఫ్ ఆర్ వో తేజస్వి

**పినపాక, ఆగస్టు 16(జనంసాక్షి):**
తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే అంతర్ రాష్ట్ర ముఠా పినపాక మండలానికి వచ్చినట్లుగా సమాచారం ఉందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని తెలియజేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ పినపాక, మణుగూరు మండలాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గల ప్రజలు నూతన వ్యక్తులు కనిపిస్తే వెంటనే మీ సమీపంలో గల అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని అంతర్రాష్ట్ర ముఠా పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అనంతరం ఆమె పలు వలస ఆదివాసి గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా టేకులపల్లి మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**టేకులపల్లి,ఆగస్టు16 (జనంసాక్షి):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని టేకులపల్లి మండలంలో వేడుక లను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో చిన్నారులను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో ఎంతో చక్కగా అలంకరణ చేసి చూపరులకు కనువిందులను చేశారు. గ్రామాలలో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతులు, యువకులు ఎంతో ఆనంద ఉత్సాహాలతో ఈ వేడుకలను జరుపుకున్నారు.



## నిస్వార్థ సేవకుడు బోల్లోజు అయోధ్య చారికి నివాళులు

**టేకులపల్లి, ఆగస్టు 16(జనంసాక్షి):**
కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి నిస్వార్థ సేవకుడని, పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేశారని,ఆయన అకాల మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని టేకులపల్లి మండలం సిపిఐ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగులోతు రామచందర్ అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ నందు మండల కార్యవర్గ సమావేశం ఎజ్జు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు గూగులోతు రామ్ చందర్ మాట్లాడుతూ కామ్రేడ్ ఆయోధ్యకి సిపిఐ టేకులపల్లి మండల పార్టీ ఘన నివాళి ప్రగాఢ సంతాపం, రెండు నిమిషాలు మౌనం పాటించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి ఆగస్టు 6 న వారు యాక్సిడెంట్ సూర్యాపేటలో మరణించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు ఆయన ఎక్కడ ఉన్న ఆత్మ శాంతి చేకూరాలని ఆయన ఆశయ సాధన కోసం ఐక్యమత్యంతో పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు. ఈనెల 17. 08. 2025 ఆదివారం రోజు మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సంతాప సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రజా సంఘాలు సానుభూతిపరులు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని హాజరవాలని కోరారు. పార్టీ నిర్మాణంలో ఒకరైన అయోధ్య ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులతో ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు, భాస్కర్, గుగులోతు శ్రీను,బానోతు వీరన్న,తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్, సతీష్, గుగులోతు సోనీ తదితరులు పాల్గొన్నారు.



# ఓసి విస్తరణకు సహకరించండి : ఎస్ఓటుజిఎం శ్రీనివాసచారి

**మణుగూరు, ఆగస్టు 16 (జనంసాక్షి):** మణుగూరు ఉపరితల గని విస్తరణలో భాగంగా స్థానిక ప్రజలు తమ అభ్యంతరాలను అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చని ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి పేర్కొన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఉపరితల గని విస్తరణ చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి అని దీంతో ఈ ప్రాంతం ఆర్థికంగా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. విస్తరణలో భాగంగా మణుగూరు, తిర్లాపురం, రామానుజవరం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎలాంటి ఆర్థిక నష్టం జరగకుండా సరైన ప్యాకేజ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. పర్యావరణ పరంగా ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కలు నాటడం, వాయు కాలుష్యం రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నెల 20న




నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం మణుగూరు నందు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున హాజరై వారి యొక్క సలహాలు సమస్యలు సూచనలను సింగరేణి యాజమాన్యం స్వీకరిస్తూ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి యాజమాన్యం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు భూ నిర్వాసితులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోడి జి ఎం పర్సనల్ ఎస్ రమేష్ , ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్ , ఇతర అధికారులు సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి

### ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పోలీసుల సమావేశం

**టేకులపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, నిర్వాహకులతో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ లౌడ్ స్పీకర్స్ (డి జె) వాడకూడదని సూచించారు. నిమజ్జనానికి సంబంధించిన వాహనాల వివరాలను తెలియజేయాలని అన్నారు. శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు.



## అమ్మవారికి తొలి బోనం సమర్పణ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని నాంచారమ్మ దేవాలయంలో ఆదివారం జరిగే బోనాల పండుగను పురస్కరించుకొని శనివారం రాత్రి కుంభం రేణుక రాజేందర్ కుటుంబ సభ్యులతో కలిసి తొలి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా డిజె సౌండ్ తో నృత్యాలు చేస్తూ, కోలాటం బృందంతో అమ్మవారికి సారే పట్టు చీర,బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.నేడు జరిగే నాంచారమ్మ బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాజేందర్ తెలిపారు.

## పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గజ్జి సుమతి కుటుంబానికి సూర్యాపేట వాసవి క్లబ్ సభ్యులు, భానుపురి సేవా బృందం సభ్యులు అండగా నిలిచారు.నిరుపేద కుటుంబానికి చెందిన సుమతి మరణించడంతో దహన సంస్కారాలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో సుమతి బంధువు నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాచకొండ శ్రీనివాస్ తనవంతుగా వెయ్యి రూపాయలు మొదటగా సాయం చేసి తన మిత్రులు, సోషల్ మీడియా గ్రూప్ లు, త్రిశక్తి మహిళ సంఘం నిర్వాహకురాలు పసుమర్తి జ్యోతి, వాసవి సేవా సమితి అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం సహకారంతో జమచేసిన సుమారు 57 వేల రూపాయలను శనివారం పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో ఉంటున్న సుమతి బంధువులకు అందజేశారు.ఈ సందర్భంగా రాచకొండ శ్రీను మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారికి వాసవి క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరి నాథ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పట్టణ నిరాశ్రయుల కేంద్రాన్ని ఎవరైనా అనాథలుగాని, నిరాశ్రయులు గాని ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ నిరాశ్రయుల కేంద్రంలో ఉండే వారికి వాసవి క్లబ్, భానుపురి సేవా బృందం తరపున మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా దాతలు ముందుకువస్తే వారిపేరు మీద ఈ



కేంద్రంలో భోజనం అందజేస్తామని తెలిపారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ సేవకు మారుపేరు వాసవి క్లబ్ అని, కరోనా కష్టకాలం మొదలు ఏ విపత్తు ఎదురైనా వాసవి క్లబ్ సభ్యులు ఎలాంటి సేవ చేయడానికైనా ముందుటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, భానుపురి సేవ బృందం నిర్వాహకుడు శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.అనంతరం దాతల సహకారంతో పట్టణ నిరాశ్రయుల కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను అందజేశారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శోభాయమానంగా అలంకరించిన బృందావనం..**

**ఉట్టి కొట్టి సంబరాలని ఉర్రూతలూగించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు..**

**చిన్ని కృష్ణుడు,రాధా,గోపికల వేషధారణలో మురిసిపోయిన చిన్నారులు..**






**ఖమ్మం ఆగస్టు 16, (జనంసాక్షి):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా, ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్లు చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసే విధంగా ఉన్నాయన్నారు.ప్రతి గృహంలో చిన్ని కృష్ణుడి పద్ధతులలో చిన్నారులు చేసే అల్లరి పనులను చూసి తల్లిదండ్రులు మురిసిపోవడం సహజంగా జరుగుతూనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు చదువులలో ఉత్తమంగా రాణించేలా తమ పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**కల్లూరు ఆగస్టు 16 (జనంసాక్షి):** కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనారు. ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 15వ తేదీన సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో కల్లూరు నుండి బాలికల విభాగంలో పి .అనూష .బి నాగేశ్వరి. ఎస్ ఉమాలత . బాలుర విభాగము నుండి కోట రామ్ ముత్యాలు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 18, 19 తారీకుల్లో హైదరాబాద్ ఇబ్రహీంపట్నం నందు జరుగు జాతీయ స్థాయి ఎంపికల పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత. వ్యాయామ దర్శకుడు బోడా భీమా .వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థులుఅభినందించారు.

# పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

**మధిర, ఆగస్టు 16 జనంసాక్షి**

ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై, తీసుకోవలసిన జాగ్రత్తల పై మధిర టౌన్ సిఐ రమేష్ ఆదేశాల మేరకు పోలీసు వారి ఆధ్వర్యంలో శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలోని భాగంగా ఆర్ వి కాంప్లెక్స్ వద్ద కానిస్టేబుల్ కొండ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంతో ఉండాలని తెలియజేస్తూ కరపత్రాలను అందజేశారు. బ్యాంకుల పేరుతో మోసాలు ,అనుమానిత లింకు లేదా %ూాఖ% ఫైల్ మోసం, క్యూఆర్ కోడ్ మోసం, సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, డిపి స్కాం, జాబ్ మోసం, పెట్టుబడి మోసం, కస్టమర్ కేర్ మోసం, గిఫ్ట్ ,ఆన్లైన్ షాపింగ్ ప్రకటన,డిజిటల్ అరెస్ట్ ,లోన్ యూపీఐ యాప్ వంటి సోషల్ మీడియా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గోసమేత శ్రీకృష్ణ విగ్రహానికి ఆలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ మంత్రోచ్చారణతో స్వామి వారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. గోశాలలోని ఆవులకు గోపూజ చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ కోశాధికారి బచ్చు శ్రీనివాస్, సభ్యులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, మానసాని రామ్మూర్తి, నరేందర్ నాయుడు,రంగు ముత్యంరాజు, కోటి శర్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు 25 కేజీల బియ్యాన్ని అందజేసిన తహసిల్దార్ నరేష్

**మణుగూరు, ఆగస్టు 16 (జనంసాక్షి):**

రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల రేకుల ఇల్లు పడిపోయి రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మణుగూరు గుట్ట మల్లారం జయశంకర్ నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి వర్ష ప్రభావానికి రేకుల ఇల్లు కూలి పోయింది. పడిపోయిన ఇళ్లు జగడి గౌతమి చెందిందిగా గుర్తించారు. రెవెన్యూ శాఖ అధికారులు తక్షణ సహాయంగా బాధితులకు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు తహసిల్దార్ నరేష్ చేతుల మీదుగా అందజేశారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని రానున్న రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతుంది. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో డిటి రామారావు సీనియర్ అసిస్టెంట్ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.





# కళాకారుడు కొండయ్యకు ఉత్తమ సేవా అవార్డు

మధిర, ఆగస్టు 16 జనం సాక్షి:

ప్రముఖ జానపద మిమిక్రీ కళాకారుడు (మధిర ఆశ మిత్ర )సంఘ సేవకులు లంకా కొండయ్యకు శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఖమ్మం మున్సిపాల్ కమిషనర్ అభిషేక్ ఆగస్య సమక్షంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారిణి డాక్టర్ బానోత్ కళావతిభాయ్ ద్వారా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు. అదే విధంగా కొండయ్య తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా నుండి వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వఆరోగ్య పథకాలు దీర్ఘ కాలిక మొండి జబ్బులపై తనదైన శైలిలో వివిధ జానపద పౌరాణిక కళల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అవగాహన ప్రచారం చేస్తున్నందుకు గాను, టీబీ ఎయిడ్స్, కుష్టు పోలియో కరోనా, డెంగీ, మలేరియా జబ్బుల పై ప్రచారం చేయటం వృత్తి - ప్రవృత్తి కీ న్యాయం చేయటం ద్వారా బెస్ట్ సర్వీసెస్ క్రింద అవార్డుకు ఎంపిక చేసి ఇచ్చినట్లు కొండ య్య వివరించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ నా సేవలు గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వివిధ ప్రోగ్రాం అధికారులు,పీహెచ్ సీ దెందుకూరు వైద్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు త తెలిపారు. ఈ అవార్డు రావటం పట్ల మధిర ప్రాంత ప్రముఖులు రాజకీయ నాయుకులు, ఆర్య వైశ్య మిత్రులు రైతు సోదర్లు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు తదితరులు కొండయ్యకు అభినందనలు తెలిపారు.







## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువతీ యువకులు

కామేపల్లి,ఆగస్టు16 జనం సాక్షి:

కామేపల్లి మండల కేంద్రం లోని సద్గురు సాయిబాబా మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా మందిరంలో రుక్మిణి సహిత రాధాకృష్ణుల ఉత్సవమూర్తులకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు కృష్ణం వందే జగద్గురు అంటూ భక్తులు నామస్మరణ చేస్తుండగా కళ్యాణి జరిపారు జగద్గురు అయిన రాధాకృష్ణ కళ్యాణాన్ని విశిష్టతలు తుంగతుర్తి సాయి రామకృష్ణ వివరిస్తూ కళ్యాణి అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ ఉష అర్చకులు నరసింహ శర్మ నాగభూషణరావు కేశగారి నాగయ్య శ్రీనివాస్ సైదులు మనోజ్ బ్రహ్మం మోసం కృష్ణమూర్తి రమేష్ నాగేష్ సందీప్ వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు సాయంత్రం గుడ్లు కొట్టే కార్యక్రమంలో యువతి యువకులు చిన్నారులు పెద్దలు సైతం ఉత్సాహంగా కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర, ఆగస్టు 16 జనంసాక్షి:**

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకొని ఆర్థిక సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రూ.43,26,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. మధిర, అలినాగారం, అంబరపేట, చిలుకూరు, దెందుకూరు, దిడుగుపాడు, ఖమ్మంపాడు, మడుపల్లి, మహాదేవపురం, మల్లవరం, మాటూరుపేట, మాటూరు, నాగవరప్పాడు, రాయపట్నం, రొంపిమల, సిరిపురం, తొర్లపాడు, వంగవీడు, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.43,26,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారి నరసింహారావు, నాగబోయిన రామారావు, సామినేని రామనాథం, కోటా డేవిడ్, మైలవరపు చక్రి, మోదుగు బాబు, గద్దల విజయ్, హనుమంతరావు, గొల్లమందల శీను, ఎకిటాల కృష్ణారావు, కరివేద రాంబాబు, నకరికంటి గోవింద్, ఓబుల్ లక్ష్మారెడ్డి, మైలవరపు లక్ష్మీ స్వాతి, కోమాకుల రమ, బాహటం వనజ, గద్దల రూతమ్మలి మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి వీడి బిసి ల రిజర్వేషన్లపై పార్లమెంట్లో చట్ట బద్ధత కల్పించాలి..




**కనగల్లు, ఆగస్టు 16 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభా పై కులగనన చేసి తెలంగాణ రాష్ట్ర శాసనసభలు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి చట్టబద్ధతకై కేంద్ర ప్రభుత్వానికి పంపితే మోడీ ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ వల్లకపోస్తూనే కుంటి సాకులతో బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపినబి. సి ల 42% బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కనగల్ చౌరస్తాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కుల గణాలలో 56% ఉన్న బీసీ జనాభాను 42 శాతానికి కుదించి ఆమోదం తెలిపిందని దీనికి నరేంద్ర మోడీ ప్రభుత్వం, బిజెపి నాయకులు ముస్లింల కోసమే రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని దీన్ని సాకుగా చూపించి బీసీలకు అన్యాయం చేయవద్దని తెలిపారు. రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన వెంటనే రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కానుగు లింగస్వామి, ఎండి అక్రమ్, సుల్తానా, కందుల సైదులు, సోము ముత్యాలు, బోగారి బిక్షం, ప్రవీణ్త, యాదగిరి, రాములమ్మ తదితరులున్నారు.

## ఈ నెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 18న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మ్యాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేయండి




**చింతపల్లి, ఆగస్టు 16(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ (ప్రెస్ క్లబ్ )అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బిఎన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్ %d%మాల్ పద్మావతి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి బీపి షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడతయని తెలిపారు..మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

## జిల్లా ఉత్తమ సైంటిస్ట్ అవార్డు అందుకున్న రాజా గౌడ్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):**
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ రైతులందరికీ మన్ననలను పొంది కొండమల్లేపల్లి ఉద్యానవన పరిశోధన కేంద్రంలో సీనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తూ అనేక మొక్కలపై ఎన్నో ప్రయోగాలు చేసి రైతులకు అందుబాటులో వివిధ రకాల పండ్ల మొక్కలను అందించినటువంటి ఉద్యానవన సైంటిస్ట్ డాక్టర్ సిహెచ్ రాజా గౌడ్ సేవలను గుర్తించిన జిల్లా అధికారులు శుక్రవారం జిల్లా పరేడ్ గ్రౌండ్ లో జరిగినటువంటి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ చేతులు మీదుగా ఉత్తమ ఉద్యానవనం సైంటిస్ట్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, అధికారులు, నాయకులు రాజా గౌడ్ కు అభినందనలు తెలిపారు.



## నేడు ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
శ్రావణమాసంలో విశేషంగా జరుపుకునే బోనాల పండుగకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయం ముస్తాబైంది.ప్రతి శ్రావణమాసంలో ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తుంటారు.ఈ సంవత్సరం నేడు బోనాలు నిర్వహించుటకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.అందులో భాగంగా శనివారం కమిటీ సభ్యులు దేవాలయ ప్రాంగణం మొత్తం దోర్నపాకు కట్టడం జరిగింది.కోరిన కోరికలు తీర్చే ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు తమపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ నేడు జరిగే బోనాల పండుగకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు.

# చివరి మజిలీకి.. అవస్థలు

**నిరుపయోగంగా వైకుంఠధామం.. స్నానాల గదులకు తాళాలు..**
**నడిరోడ్డుపైనే స్నానాలు...అవస్థపడుతున్న మహిళలు, వృద్దులు..**



**మర్రిగూడ, ఆగస్టు 16 (జనంసాక్షి)**
నిరుపయోగంగా వైకుంఠధామం స్నానాల గదులకు తాళాలు. నడిరోడ్డుపైనే స్నానలు అవస్థ పడుతున్న మహిళలు. ఈ ఘటన మండలంలోని కుదాబాక్షపల్లి గ్రామంలో, శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒక మహిళ మృతి చెందడంతో, దహన సంస్కారాలకు నిర్వహించేందుకు వైకుంఠధామని వెళ్లారు. శవానికి దహన సంస్కారం నిర్వహించిన తర్వాత, మహిళలు వైకుంఠధామంలోని స్నానాల గది వద్దకు, స్నానం చేయడానికి వెళ్ళగా, గదులకు తాళాలు వేసి ఉండడంతో, గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. ఇక లాభం లేక మహిళలు ఇబ్బందులు పడుతూ, నడిరోడ్డుపైనే స్థానాలు ఆచరించారు. ఆచార వ్యవహారాలు ఆ మహిళలను నడిరోడ్డుపైనే స్నానాలు చేసే విధంగా చేసాయి. గత ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల సౌకర్యం అన్ని వసతులు కల్పించినా, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు ఈ సేవలు పూర్తిస్థాయిలో అందలేకపోతున్నాయి. రోడ్డుపైనే వృద్దులు, మహిళలు స్నానాలు ఆచరించిన దృశ్యం మనసును కలిచి వేసింది. తన స్వంతం అనుకునే విధంగా, పంచాయతీ సెక్రటరీ చేసిన తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మునుగోడు ఆగస్టు16(జనం సాక్షి):**
మునుగోడు మండల కేంద్రంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఆనవాయితీగా వచ్చే వేడుకలు యాదవుల కుల దైవమైన శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులను అలంకరించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తాజామాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి,సాగర్ల లింగస్వామి,చాపల శ్రీను, సాగర్ల శ్రీనివాస్ , యాసరాని శ్రీను,యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు,యువతీ యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తిలకించారు





## కొరివి కృష్ణస్వామి చేసిన సేవలు మరువలేనివి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
స్వాతంత్ర యోధులు,మాజీ మేయర్,రచయిత, పాత్రికేయులు కొరివి కృష్ణస్వామి సేవలు మరువలేనివని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కొరివి కృష్ణస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భద్రబోయిన సైదులు మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు.ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేసి వ్యవస్థాపకులుగా ఉన్నారని తెలిపారు.నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి ఆ తరువాత హైదరాబాద్ రాజ్య ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ పెర్షద్ కు అంతరంగిక కార్యదర్శిగా కూడా సేవలను అందించడం జరిగిందన్నారు.ఆ తరువాత ఆంగ్ల దినపత్రికైనా డెక్కన్ స్టార్ పత్రికకు సంపాదకులుగా వ్యవహరించారని అన్నారు. 1925లో సొంత ముద్రణాలయం ప్రారంభించి 1929లో పిక్టోరియల్ హైదరాబాద్ గ్రంధాన్ని వెలువరించి దానిద్వారా రిఫరెన్స్ గ్రంథంగా, హైదరాబాద్ చరిత్ర, గోవా స్వతంత్ర ఉద్యమ చరిత్ర పుస్తకాలు రచించారని తెలిపారు.ఆయనకు సమాజం పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధితో బడుగు బలహీన వర్గాల నిర్మాతగా పేరు పొందారని తెలిపారు.హైదరాబాద్ మేయర్ గా ఉన్న సమయంలో హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేసి,నగరంపై చెరగని ముద్ర వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మదనాచారి, కూరాకుల శ్యామ్, నాగేంద్రబాబు, మధు, కిరణ్, ముత్యం నాగేంద్రబాబు, నాగరాజు, ముక్కు సందీప్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను ప్రజా ప్రతినిధులు దత్తత తీసుకోవాలి

### పదివేల ఆర్థిక సహాయం అందించిన ఈవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్కచర్ల శివకుమార్



**తుంగతుర్తి ఆగస్టు 16 (జనంసాక్షి)**

అనాధ పిల్లల లను దత్తత తీసుకొని వారిని సంరక్షించాల్సిన బాధ్యత ఎన్నికైన ప్రజా ప్రతినిధుల మీద ఉందని ఈవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్కచెర్ల శివకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం లో తడకమళ్ళ. పెద వెంకన్న%-%రాములమ్మ మరణించడంతో అనాధలైన పిల్లల విషయం సోషల్ మీడియాలో చూసి చలించి పోయారు ఈ మేరకు అనాధ పిల్లలకి చేయూతను అందించడం కోసం తుంగతుర్తి కి వచ్చి వారికి ఆర్థిక సాహయం పదివేల రూపాయలు అందించారు. పెద్ద కూతురు తడకమల్ల ఉమకి జిఎన్ఎమ్ చేయడం కోసం కాలేజీలో చేర్పించడం కోసం మాట్లాడుతానని హామీ ఇచ్చారు స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి వారి దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాందాన్ మీడియా సతీష్ మందుల, రాజు, గోపి, కార్తీక్ ,కొండగడుపుల నవీన్, మరికంటి.అశోక్, బొంకురి జలంధర్, బొంకూరి రమేష్, మల్లెపాక సురేష్, తడకమల్ల నరేష్, బొంకూరి రవి, కాసర్ల రాజశేఖర్, బొజ్జ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మానవాళికి ప్రాణవాయువు పచ్చని చెట్లు.

**కోదాడ, ఆగస్టు 16 (జనం సాక్షి):**

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో తన వివాహ దినోత్సవం సందర్భంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి మొక్క లను నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా శుభకార్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించాలన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి యాద సుధాకర్ పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యాదా శ్రీనివాసరావు, యాదసుధాకర్, జగన్ ఈ ప్రసాద్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి, బెలిదే అశోక్, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..



కృష్ణాష్టమి సందర్భంగా తుంగతుర్తిలో

## బంగారం దొంగతనం కేసులో పురోగతి

- మరో ఇద్దరు నిందితుల అరెస్ట్
- 554 గ్రాముల బంగారం, రూ.92500 నగదు స్వాధీనం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

గత నెల 21న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి సంతోషి జ్యువెలర్స్ లో జరిగిన బంగారం దొంగతనం కేసులో సూర్యాపేట జిల్లా పోలీసులు పురోగతి సాధించారు.ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేయటంతో పాటు 554 గ్రాముల బంగారం, రూ.92500 నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్ట్, కేసు జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు.సూర్యాపేట పట్టణంలో గత నెల 21న ఆదివారం రాత్రి బంగారం షాపులో బంగారం దొంగతనం జరిగిందని, 2.5 కేజీల బంగారం, డబ్బులు దొంగతనం జరిగినట్లు ఆ షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.దీనిలో భాగంగా జులై 27న సూర్యాపేట పట్టణంలో అనుమానాస్పదంగా ఉన్న ఖమ్మం పట్టానికి చెందిన ఏ7 యశోద అనే మహిళను అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.యశోద ఒప్పుకోలు ప్రకారం మొత్తం ఏడుగురు నిందితులు నేరంలో భాగమైనట్లు గుర్తించామన్నారు. యశోద ఇప్పుకోలు, సాంకేతిక ఆధారాలతో ఈకేసులో నేపాల్ కు చెందిన ఏ1 ప్రకాష్ అనిల్ కుమార్ తో సహా నేపాల్ చెందిన ఏ6 నిందితుడైన అమర్ భట్ట్, వెస్ట్ బెంగాల్ కు చెందిన దొంగలు ఉన్నట్లు గుర్తించి సూర్యాపేట డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతుల ప్రకారం పోలీసు ప్రత్యేక బృందాలు బీహార్, జార?ండ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో దొంగల కోసం దర్యాప్తు చేయడం, వెతికినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం, సాంకేతికతను ఆధారాలను సద్వినియోగం చేసుకుని వెస్ట్ బెంగాల్ రాష్ట్రం దక్షిన్ దినాజ్ పుర్ జిల్లా, బైహౌర్ విలేజ్, స్కూల్ పరహ పోస్ట్, బికహర్ మండలం, తపన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఏ4 మాలిక్ మొల్ల అనే దొంగను ఆగస్టు 11న అతని స్వగ్రామం బైహౌర్ నందు అరెస్టు చేశామన్నారు.నేపాల్ కు చెందిన ఏ6 నిందితుడు అమర్ భట్ ను ఖమ్మం పట్టణంలో అదుపులోకి తీసుకుని రూ.5 వేలు నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు.అమర్ భట్ కు ఖమ్మంలో ఆశ్రయం ఇవ్వడం, సూర్యాపేటలో రక్కీ చేయడంలో సహాయంగా ఉన్నాడన్నారు. ఏ4 మాలిక్ మొల్ల నిందితున్ని నిబంధనల ప్రకారం తపన్ పోలీస్ స్టేషన్ పోలీసుల సహాయంతో, సాక్షుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు రూ.60 లక్షల విలువ గల 554 గ్రాముల బంగారు ఆభరణాలు రూ.87500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వెస్ట్ బెంగాల్ బలార్ ఘట్ నందు జిల్లా కోర్టులో న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి తీసుకుని నిందితుల రాష్ట్రాల బదిలీ నిబంధనల ప్రకారం సూర్యాపేటకు తీసుకుని రావడం జరిగిందన్నారు. ఇతనిని విచారించగా నేపాల్ కు చెందిన ఏ 1 ప్రకాశ్ అనిల్ కుమార్, నేపాల్ కు చెందిన ఏ2 కడక్ సింగ్ అహుల్ వాలియ, నేపాల్ కు చెందిన ఏ3 పురన్ ప్రసాద్ జోషి, వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లా కు చెందిన ఏ5 జషిముద్దీన్ లతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెక్కి చేసుకుని ఎంజీ రోడ్డు నందు గల సాయి సంతోషి జ్యువెలరీ షాప్ వెనుకభాగంలో గ్యాస్ కట్టర్ తో బాత్ రూం గోడకు కన్నం చేసి దొంగతనానికి పాల్పడి బంగారం, నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.అనంతరం కిరాయికి తీసుకున్న ఇంటికి వెళ్లి దొంగతనం చేసిన సొత్తును 5 భాగాలుగా పంచుకుని ఏ 7 యశోదకు, ఏ6 అమర్ భట్ ఖర్చుల కోసం కొంత బంగారం, డబ్బు ఇచ్చి అక్కడి నుండి వెళ్ళిపోయారని చెప్పారు. ఏ4 మాలిక్ మోల్లా ఒప్పుకోలు ప్రకారం వివరాలు కేసు నందు నమోదు చేసి కోర్టు నందు హాజరుపరిచి, రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. నేపాల్ కు చెందిన ఏ1 అనిల్ కుమార్, ఏ6 అమర్ భట్ లు ఇద్దరు ఖమ్మంలో గుర్కాగా పని చేస్తూ వచ్చే సంపాదన సరిపోక ఖమ్మంలో దొంగతనాలు చేసి కేసుల్లో జైలుకు వెళ్లారని అన్నారు. సూర్యాపేటలో రెక్కీ చేసి దొంగతనానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. మిగిలిన నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తామన్నారు.కొత్తవారు వచ్చినప్పుడు ఇండ్లలో ఆశ్రమం ఇవ్వడం, ఇండ్లను కిరాయికి ఇవ్వడం చేయవద్దన్నారు.వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఫింగర్ ప్రింట్ స్కానర్లతో అనుమానితుల వేలు ముద్రలు తనిఖీ చేస్తున్నామని, ఎవరైనా పాత నేరస్తులు ఉంటే వారి యొక్క పూర్తి వివరాలు స్కానర్ లో నమోదై ఉంటుందని అన్నారు.ఈ కేసులో పర్యవేక్షణ చేసిన సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ ను, బాగా పని చేసిన సూర్యపేట టౌన్ సీఐ వెంకటయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, పెనపహాడ్ ఎస్ఐ గోపికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్ లను రివార్డ్ తో అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని గీతా మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీ భగవద్గీత మందిరం, ఇస్కాన్ అత్తాపూర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని పవిత్ర దర్శనంతో పాటు భక్తి కీర్తనలు, శ్రీకృష్ణుని ఉపదేశాలపై ప్రవచనం చేశారు.అనంతరం త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా చిన్నారులకు కృష్ణుడు గోపిక వేషధారణ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 25 మంది చిన్నారులు కృష్ణ గోపిక వేషధారణలతో అలరించారు.ఈ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతోపదేశంతో సర్వమానవాళికి దిశా నిర్దేశం చేసిన మహోనుభావుడు శ్రీకృష్ణ భగవానుడని అన్నారు.మానవ జీవనం సన్మార్గంలో సాగటానికి శ్రీకృష్ణుని జీవితం అనుసరణీయమని అన్నారు.అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ వేడుకల్లో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్, కర్నాటి సురేందర్, మొరిశెట్టి రామ్మూర్తి, ఇస్కాన్ సభ్యులు,త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట అధ్యక్షురాలు పసుమర్తి జ్యోతి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.